# IMMANUEL BIBLE COLLEGE

CHRISTIANPET NIDUBROLU

## The Parable of the Sower



# విత్తువాడు -విత్తనములు

దేవుని యొక్క సత్యములు బైబిలు మనకు బోధపరచుతుంది. దేవుని యొక్క సత్యములు స్థిరపరచు విధానములలో సాక్షుల ద్వారా తెలియపరచుట ఒక విధానము. **మత్తయి 18:16** లో యేసుక్రీస్తు దీనిని గూర్చి ఈ విధముగా తెలియజెప్పుచున్నాడు. "అతడు విననియెడల, ఇద్దరు ముగ్గురు సాక్షులనోట **ప్రతిమాట** స్థిరపరచబడునట్లు నీవు **ఒకరిద్దరిని** వెంటబెట్టుకొని అతనియొద్దకు పొమ్ము." అటువలె ఇప్పుడు చెప్పబోవు పాఠ్యభాగము కూడా ఉన్నది. దీనిని గూర్చిన సత్యమును ముగ్గురు సాక్షులైన మత్తయి, మార్కు, లూకా అని వారి ద్వారా స్థిరపరచియున్నాడు.

**1కొరింథీ. 15:44-46** లో పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు. "ప్రకృతిసంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధ శరీరముగా లేపబడును ప్రకృతిసంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మసంబంధమైన శరీరము కూడ ఉన్నది. ఇందు విషయమై – ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ ఆయెను. ఆత్మసంబంధమైనది మొదట కలిగినది కాదు. ప్రకృతిసంబంధమైనదే మొదట కలిగినది; తరువాత ఆత్మసంబంధమైనది." దేవుడు భౌతిక (స్వాభావిక) విషయములను ఉపయోగించి ఆత్మీయ సంగతులను స్థిరపరచుటకు, పైన చెప్పబడినది ఆత్మీయ నియ మము.

బైబిలులో దేవుడు ఉపమానములను ఉపయోగించెను. ఈ **ఉపమానము** అనునది, **పరలోక సంబంధమైన లేదా ఆత్మీయ మర్మమును** తెలియపరచుటకు ఉపయోగించు **భూసంబంధమైన లేదా స్వాభావికమైన కథనము.** దేవుడు ఈ విధముగా చేసెను అని చెప్పుటకు **విత్తుటకు – విత్తనము** అను ఉపమానము చక్కని ఉదాహరణ. పరలోక సంబంధమైన విషయములను ఉపయో గించి ఈ ఉపమానమును దేవుడు ఉపయోగించెను. ఈ ఉపమానమును వ్రాసిన ముగ్గురు రచయితలు.

**మార్కు 4:13** లో యేసుక్రీస్తు ఇంకను ఈ విధముగా చెప్పుచున్నాడు. "మరియు – ఈ ఉపమానము మీకు తెలియలేదా? ఆలాగైతే ఉపమానములన్నియు మీకేలాగు తెలియుననెను." యేసుక్రీస్తు ఏమి చెప్పుచున్నాడంటే, **ఈ ఉపమా నము మీకు తెలిసినట్లైతే (అర్థమైనట్లైతే), అప్పుడు ఇతర ఉపమానములన్నియు మనకు తెలియును.** (అర్థమగును). కనుక ఇతర ఉపమానములన్నియు మనకు అర్థమగుటకు ఈ ఉపమానము మనకు తాళము చెవి వలె (ప్రాముఖ్యమైనదిగా) నున్నది.

ముఖ్యముగా ఈ ఉపమానము విత్తన ములు విత్తుచున్న ఒక్క మనుష్యుని గూర్చి చెప్పబడి నది మత్తయి 13:3-23లోను, మార్కు 4:3-20లోను **లూకా 8:5-15** లోను ఈ ఉపమాన మును మనము చూడగలము. ఈ ఉపమానము, **విత్తనము దేవుని వాక్యము, నేల హృదయము** అని చెప్పుచున్నది.

**మార్కు 4:3-8** "వినుడి: ఇదిగో విత్తు వాడు విత్తుటకు బయలువెళ్లెను. వాడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవప్రక్కను పడెను. పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసెను. కొన్ని చాల మన్నులేని రాతినేలను పడెను; అక్కడ మన్ను లోతుగా ఉండ నందున అవి వెంటనే మొలచెను గాని సూర్యుడు ఉదయింపగానే అవి మాడి, వేరులేనందున ఎండి పోయెను. కొన్ని ముండ్లపొదలలో పడెను; ముండ్ల పొదలు ఎదిగి వాటిని అణచివేసెను గనుక అవి ఫలింపలేదు. కొన్ని మంచినేలను పడెను; అవి మొలచి పెరిగి పైరై **ముప్పదంతలుగాను, అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించెను."** ఇక్కడ ఫలించిన విధము (వృద్ధి) విత్తనము నాటబడిన నేల యొక్క మంచితనము మీద ఆధారపడినది నేను నమ్ముతాను. యేసుక్రీస్తు ఈ ఉపమానమును ఈ విధముగా విశదపరచుచున్నాడు.

**15వ** "త్రోవప్రక్క నుండువారెవరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే **సాతాను వచ్చి** వారిలో విత్తబడిన వాక్యమెత్తి కొనిపోవును." ఇక్కడ **ఏమి ఫలములు ఫలించలేదు.**

**16-17వ:-** "అటువలె **రాతినేలను** విత్తబడినవారెవరనగా, వాక్యము విని సంతోషముగా అంగీకరించువారు; అయితే వారిలో వేరు లేనందున, కొంతకాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము **శ్రమయైనను హింసయైనను,** కలుగగానే వారు అభ్యంతరపడుదురు." **మత్తయి 13:21** "అయితే అతనిలో వేరు లేనందున, అతడు కొంతకాలము నిలుచును గాని, వాక్యము నిమిత్తము **శ్రమయైనను హింసయైనను** కలుగగానే అభ్యంతరపడును." **లూకా 8:13లో** "వారికి వేరు లేనందున కొంచెము కాలము నమ్మి **శోధనకాలమున** తొలగిపోవుదురు. ఎందుకనగా **వారి హృదయములో ఉండుదానిని వాక్యము వెల్లడి పరుచును.** (శో.హి.శ్ర. అను అక్షరములద్వారా శోధన, హింస, శ్రమలను తేలికగా మనము గుర్తుంచు కోవచ్చును.)

**18-19వ** "ఇతరులు ముండ్లపొందలలో విత్తబడినవారు; వీరు వాక్యము విందురు గాని **ఐహిక విచారములును, ధనమోసమును మరి ఇతరమైన అపేక్షలును** లోపల చొచ్చి, వాక్యమును అణచి వేయుటవలన అది **నిష్ఫలమగును."** వీరు లోకము నందలి **ఆపేక్షలు, ఐహిక విచారములు ధన**

**వ్యామోహములు,** తమ జీవితములలోని ఇతర అంశములను గూర్చి మనస్సు పెట్టుదురు గనుక. అవి వారి హృదయములలోనికి చొచ్చి, వారి నుండి దేవుని యొక్క జీవమును అణచివేయును గనుక వారు **నిష్ఫలమగుదురు.**

**20వ "మంచినేలను** విత్తబడిన వారెవర నగా, వాక్యము విని, దానిని అంగీకరించి **ముప్ప దంతలుగాను అరువదంతలుగాను నూరంతలు గాను ఫలించువారని** చెప్పెను. **మంచినేల** ఫలములు **ఫలించును.**

**గలతీ 6:7** ఈ విధముగా చెప్పుచున్నది. "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును." ఒక రైతు విత్తనములను ఎందుకు చల్లుతాడు? ఆ విత్తనముల నుండి మంచి పంటను పొందాలని! అతడు చల్లే ఆ విత్తనముల నుండి అధికమైన దిగుబడిని అతడు ఆశిస్తాడు. దేవుడు కూడా ఫలములకై ఎదురుచూచు చున్నాడు. ఎందుకనగా ఆయన ఒక శ్రేష్టమైన విత్తనమును విత్తియున్నాడు. ఆ విత్తనమే తన కుమారుడైన యేసుక్రీస్తు.

**యోహాను 12:24 "గోధుమ గింజ** భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును; అది **చచ్చినయెడల విస్తారముగా ఫలించును."**

**యాకోబు 5:7** "సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు (తండ్రియైన దేవుడు) తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన **భూఫలము** నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కనిపెట్టును గదా."

**1యోహాను 15:8** లో యేసుక్రీస్తు ఈ విధముగా చెప్పుచున్నాడు. "మీరు **బహుగా ఫలించుట** వలన నా తండ్రి మహిమపరచబడును. ఇందువలన మీరు నా శిష్యులగుదురు."

**1కొరింథీ. 3:6** లో "పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు." నేను నాటితిని, అపొల్లో **నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు** దేవుడే."

**మార్కు 4:14లో** "విత్తువాడు **వాక్యము** విత్తుచున్నాడు." అని వ్రాయబడినది. అనగా **విత్తనము దేవుని యొక్క వాక్యము.**

**మార్కు 4:15లో** "త్రోవప్రక్కనుండువారె వరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్యమెత్తికొనిపోవును. అనగా, **నేల హృదయమును** సూచించుచున్నది.

**యిర్మీయా 17:9** లో మనకీలాగు చెప్పబడియున్నది. **"హృదయము** అన్నిటికంటే మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు? దేవుడు మాత్రమే గ్రహింప గలడు ఎందుకనగా ప్రతి హృదయమును ఆయన ఎరిగియున్నాడు.

**1సమూయేలు 16:7** "అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను. అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. నేను అతని త్రోసి వేసియున్నాను. మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును." మన హృదయములు ఎలాంటివో ఆయనకు తెలుసు. అయినప్పటికీ దేవుడు వాక్యమును అచ్చటనే నాటి, ఫలములను ఆశించు చున్నాడు. ఈ ఫలములను నిష్ఫలము చేయునది ఒకే ఒకటి ఉన్నది. అది. ఆ హృదయము యొక్క స్వస్థితి.

అటువలె స్వాభావికముగా చూసినప్పుడు, నేనొక పొలములోని స్థలములో విత్తనము నాట వలెననుకొంటే, ముందుగా నేను ఆ నేలను సిద్ధపర చాలి. ముందుగా నాకు కనబడే ప్రతి కలుపు మొక్క లను పెరికివేయాలి. తరువాత నేను నాటాలనుకొనే విత్తనములను నాటాలి. అయినప్పటికీ, నేల లోపల ఇంకా ఏమి ఉన్నాయో మనము చూడలేము. కాని, నాటిన విత్తనమునకు నీళ్లు పెట్టునప్పుడు మాత్రమే మనకు తెలియును. విత్తనమునకు నీళ్లు పెట్టేటప్పుడు, మనము నాటని కలుపుమొక్కలు కూడా ప్రత్యక్షమవు తాయి. కాని ఇంతకు ముందే అవి అక్కడ ఉన్నాయి. కేవలము మనము వాటిని కేవలము చూడలేకపోయి యున్నాము. **మిగతా విత్తనములను ఏది బహిర్గత పరచినది? నీరు.** దేవుని యొక్క వాక్యము నీరు అని కూడా చెప్పబడియున్నది. హృదయములో వాక్యము నాటబడినపుడు, వాక్యమనే నీటిని ఆ విత్తనమునకు పోసినప్పుడు, ఆ నేలను అంతకుమునుపే ఏమి ఉన్నదో అది బహిర్గతపరచబడుతుంది.

స్వాభావికముగా, నాటబడిన అన్ని విత్తన ములు పెరిగే మొదటి సమయములో ఒకేలా ఉంటాయి. అయినప్పటికీ మీరు నాటిన విత్తనము లను, అప్పటికీ అక్కడ ఉన్న కలుపు మొక్కలకున్న తేడా మీరు గమనించగలరు. ఒకవేళ నేను వాటినన్నిటిని పెరగనిచ్చితే గనుక, తుదకు కలుపు మొక్కలు మంచి విత్తనమును అణచివేయును. ముందుగానే అనగా మంచి విత్తనము సరిగా ఫలించు టకు ముందే నేను ఆ కలుపుమొక్కను పెరిగివేసినట్లైతే, ఆ చెడ్డదానితో కలిపి మంచి దానిని కూడా పెరికి వేయుదును. ఇవన్నియు మనకు తెలిపిన ఉపమాన ములో మనము గమనించగలము. నేల – హృద యము; విత్తనము – దేవుని వాక్యమని గుర్తుంచు కొనుడి.

అటువలె స్వాభావికముగా నేను కేరట్ విత్తనములు చల్లి, టమోటాలను నేను ఆశించలేను. **ఆది.కా. 1:11 – దేవుడు – గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమిమీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను మొలిపింపగా అది మంచిదని దేవుడు చూచెను."**

విత్తనములు తమ తమ జాతిప్రకారము విత్తనములను తిరిగి ఫలించును. అది ఆత్మీయ నియమము. కేరట్ కేరట్వలే ఫలించును, దుంపలు దుంపలనే ఫలించును. అటువలె అన్నియు.

విత్తనము నుండి దేవుడు ఫలమును ఆశించుచున్నాడు. మన హృదయములో ఏమి నాటబడినది? వాక్యము. వాక్యము ఎవరు? **దేవుని కుమారుడైన యేసుక్రీస్తే దేవుని వాక్యముగా మనుష్యజాతికి కనుపరచబడియున్నాడు. ఆ వాక్యము ద్వారా మనుష్యజాతి దేవుని వాక్యమువలె అగుదురు.** ఇది వాక్యముచే మనము కడుగబడినప్పుడు మాత్రమే జరుగును. **ఎఫెసి. 5:26-27** "అటువలె, క్రీస్తు కూడ. సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధ మైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘము గాను ఆయన తన యెదుట దానిని నిలువ బెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను."

**హృదయములో ఉండుదానిని వాక్యము బయలు పరచును.** నేలను తడిపినప్పుడు ఎలాగైతే, మిగతా విత్తనములను నీరు బయలుపరచుతుందో,

అటువలె హృదయములో ఉండుదానిని వాక్యము బయలుపరచును. ముఖ్య విషయము ఏమిటంటే, స్వాభావికముగా చూచినప్పుడు నాకు ఒక అవకాశం ఉంటుంది. నాకు పంట కావలెనంటే, అక్కరలేని కలుపు మొక్కలను నేను పెరికివేయుదును. అటువలెనే ఆత్మీయములోను కూడా. హృదయములో ఉండు దానిని వాక్యము బయలుపరచును. వాక్యము బయలు పరచు కలుపు మొక్కలను పెరికి వేయుటకు మనలో మంచి విత్తనమును నాటిన వానికి అవకాశం ఇచ్చేది, లేనిది అది పూర్తిగా మన ఎన్నిక లేదా మన నిర్ణయం. ఒకవేళ మనం ఆయనకు అవకాశం ఇవ్వనట్లైతే, మనము నిష్ఫలురమవుతాము. **యోహాను 15:6** ప్రకారము, "ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును." మనము **ఫలములు ఫలింపనిచో** బయట అగ్నిలో పారవేయబడి **కాల్చివేయబడతాము.**

**మత్తయి 5:44-45** లో యేసుక్రీస్తు ఈ విధముగా చెప్పియున్నాడు. "నేను మీతో చెప్పున దేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి (దేవునికి) కుమారులై యుండునట్లు..... ఆయన చెడ్డవారి మీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, **నీతిమంతులమీదను, అనీతిమంతుల మీదను** వర్షము కురిపించుచున్నాడు." ఆత్మీయముగా **వర్షమనగా దేవుని యొక్క వాక్యము.**

**ద్వితి. 32:2 "నా ఉపదేశము వానవలె** కురియును నా వాక్యము మంచువలెను లేతగడ్డిమీద పడు చినుకులవలెను పచ్చికమీద కురియు వర్షము వలెను ఉండును.

**యెషయా 55:10-11** "వర్షమును హిమ మును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక **భూమిని తడిపి** విత్తువానికి **విత్తనమును** భుజించు వానికి **ఆహారమును** కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే **నా నోటనుండి వచ్చు వచనమును** ఉండును. నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును. **వర్షము** అందరిమీద కురియును; కొంతమంది దాని వలన తడిచెదరు; కొంతమంది తడవరు.

**మత్తయి 13:24-30** "ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను, ఏమనగా – పరలోక రాజ్యము, తన పొలములో **మంచి విత్తనము** విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి **గోధుమల** మధ్యను **గురుగులు** విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజపట్టినప్పుడు గురుగులు కూడ అగపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతని యొద్దకు వచ్చి – అయ్యా! నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగు లెక్కడనుండి వచ్చినవని అడిగిరి. ఇది శత్రువు చేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు – మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా అని అతనిని అడిగిరి. అందుకతడు – వద్దు; గురుగులను పెరుగు తుండగా, వాటితో కూడ ఒకవేళ గోధుమలను పెల్ల గింతురు. కోతకాలమువరకు రెంటిని కలిసి యెదుగ నియ్యుడి; కోతకాలమందు **గురుగులను** ముందుగా కూర్చి వాటిని **కాల్చివేయుటకు** కట్టలు కట్టి, **గోధుమ లను నా కొట్టులో** చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను."

ప్రకృతిపరముగా చూచినప్పుడు కూడా గురుగులు గోధుమలవలెనే అగుపడతాయి.

**మత్తయి 13:36-42** లోని ఉపమానములో యేసుక్రీస్తు ఈలాగు చెప్పుచున్నాడు. "అప్పుడాయన జనసమూహములను పంపివేసి, యింటిలోనికి వెళ్లగా ఆయన శిష్యులాయనయొద్దకు వచ్చి – పొలములోని గురుగులను గూర్చిన ఉపమానభావము మాకు తెలియజెప్పుమనిరి. అందుకాయన ఇట్లనెను. మంచి విత్తనము విత్తువాడు మనుష్యకుమారుడు; పొలము లోకము; మంచి విత్తనములు రాజ్యసంబంధులు; గురుగులు దుష్టుని సంబంధులు; వాటిని విత్తిన శత్రువు అపవాది; కోత యుగసమాప్తి; కోతకోయు వారు దేవదూతలు. **గురుగులు** ఏలాగు కూర్చబడి **అగ్నిలో కాల్చివేయబడునో** ఆలాగే యుగసమాప్తి యందు జరుగును. మనుష్యకుమారుడు తన దూత లను పంపును; వారాయన రాజ్యములో నుండి **ఆటంకములగు సకలమైనవాటిని దుర్నీతిపరు లను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు.** అక్కడ ఏడ్పును పండ్లుకొరుకుటయును ఉండును."

ఈ ఉపమానములో, **నీతిమంతులు – మంచి విత్తనములు; దుష్టుని సంబంధులు (పిల్లలు) – గురుగులు లేదా కలుపు మొక్కలు** పొలములో వారిని కలిసే పెరుగనిత్తురు. అయితే, కోతకాలమున, కోత కోయుదురు (సేవకులు) ముందుకు వచ్చి కొడవలితో (దేవుని వాక్యముతో) చెడ్డవాటినుండి మంచివాటిని వేరుచేయుదురు. తరువాత చెడ్డవి అగ్నిలో పారవేయ బడును.

దేవుడు మంచి విత్తనములను మాత్రమే విత్త గలడు. చెడ్డ విత్తనము దుష్టుని నుండియే కలుగును. మనము దేవుని వాక్యమును నీటితో కడుగబడినప్పుడు ఈ మంచి విత్తనమునకు **మన హృదయములను కడిగి శుద్ధీకరించే శక్తి గలదు.**

**యోహాను 13:4-15** లో యేసుక్రీస్తు తన శిష్యుల పాదములను కడిగే ఉదాహరణ మనకు కలదు. **8వ** లో ఆయన పేతురుతో ఈలాగు చెప్పుచున్నాడు. "నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదనెను." **15వ** "నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని." శిష్యుల పాదములు ఎవరు కడుగుచున్నారు? దేవుని వాక్యమైయున్న యేసుక్రీస్తు. దేవుని యొక్క సంఘము ఒకరి పాదములు ఒకరు కడుగుకొనుట అను దానికి ఇది వాక్య ప్రకారమైన ఉదాహరణ కాదు. నీ పాదములు నీ ఆత్మీయ నడకను సాగించాలి. ఆయన కొరకు ఆయన వాక్యము కొరకు నీవు పాటుపడుచుండగా ఆయన నీ (ఆత్మీయ నడకను) పాదములగును.

కనుక వాక్యము కొరకు మనము ఎక్కువ ఆకలిదప్పులు గలవారమై ఉందము అనగా ఎక్కువగా కడుగబడుట, అందువలన ఎక్కువ ఫలములు ఫలించెదము.



